# వెలుగునీడ

శ్రీ కోటమర్తి వెంకటరమణమూర్తి

ఆఫీసులో చేసిన పని చాలక కామోసు...యీ బానిస చలన యంత్రానికి, (వెరిఫై) చెయ్యమంటూ మరో గాడిద బరువు తలకెత్తాడు! మాదొర—.

రాసి; రాసి! గుంజెక్కిన మొండి చేతులు ఎప్పుడు ఆగిపోయాయో...బానిసంలో అరిగిపోయిన నా గుండెకాయికి మాత్రం తెలియదు!—.

అసలు అది పొద్దుటో సాయింత్రమో కూడా తెలియడం లేదు—.

వెలుగు వెయ్యి సూర్యుళ్లకన్నా ఎక్కువో వీస్తుంది!

ఏదెలా అవనీ తలచుకున్న తద్దినం...అంచేత దబదబా బట్టలేసుకుని వూడిపోతూన్న పంచతో ఇంట్లోంచి బైటపడ్డాను.—

బజారు కొద్దును...ఎవరూ కనుపించరు. నా కాశ్చర్యం వేసింది...ఇంత పెద్ద పట్నం వక్కమారే జనశూన్యమైందేమా...అని!.

ఏమైతే నాకేం—ఆఫీసుకి హాజరౌపోతే; పిల్లికళ్లదొర మీద వురుముతాడు! వెరీబ్లాక్ ఇండియన్ అని తిడుతూ...ఎప్పుడిపోతుందో భగవంతుడా...యీ వెధవ బానిసంగాని...దొరబాబు మొదలుకొని; డొక్క శుద్ధిలేని బంట్రోతు వరకూ అథార్టీ చెలాయించడమే యీ గుమాస్తా గాడిద మీద!...పనైపోయాక దానికైనా వుంది స్వేచ్ఛ...యీ ద్విపాద జంతువుకి అదీలేదే...??? రెక్కాడితే గాని డొక్కాడదాయె..అంతంలేకండా ఆలోచనకి విడిచిపెట్టిన నా పిరికి హృదయానికి నా వాతావరణాన్ని స్ఫురణకితెస్తూ ఓ పెద్దఅలజడి. దాంతో ఏవో పాటలూ వినిపించాయి!

పెద్ద జనసమూహం జాతీయపతాకాలు పట్టుకొని (మా భువిపై మ్రోగించితివా జయభారత ఢంకా) అని పాడుతూ నాముందు నుంచి పోతున్నారు—.

[గుమాస్తా అంటే; అధికారుల దృష్టిలో; అలుసు—బంట్రోతు బుర్రలో; గుదిబండా సంఘంలో చలామణీ బానిసానికి పునాదు రాయిని! ఇన్ని మరలుతో నడుస్తున్న యీ బానిస చలన యంత్రానికి మరామత్తు లేదా.......................???]

అందులో మచ్చుకూడా చీమనరాలు కట్టుకున్న మనిషి వెతుకుతే లేదు!

ఇదంతా నాకేం అర్థమాక అందులో ఓ పెద్ద మనిషిని పిలిచి అడుగుదామనుకున్నా—.

ఆ పక్కనే మా దొర పిల్లికళ్లు మిటకరిస్తూ కనిపించినట్టయి ఆఫీసు కాయితాలు మనస్సులో రెపరెపాకొట్టుకుని...బానిసంలో అరిగిపోయిన నా కాళ్లు నీ స్థానంకాదన్నట్టూ యీడ్చూ పోతున్నాయి!

మామూలు తిట్టు చెవుల్లో మార్మోగింది! వెరీ బ్లాక్...అని! తోకముడుపుతో ఆఫీసుకు బంగీ అయా—.

ఈఖంగారంతా మాదొర చూసినట్టున్నాడు. వెనకాలేవచ్చి చెయిపట్టుకున్నాడు.

నిలువునా నా ఆఫీసు బ్రతుకు ఆగిపోయిందనుకున్నా బానిసచలన యంత్రం కాదు...సూటికోతకి మానాభిమానాల్ని మంటగలిపిన జీవశ్చవంలా అచేతనంగా నిలుచున్నా...—.

పాదంలో మొదటి పాదం వదిలేశాడు ఈ వాళ! ఏం? నీకు ఇష్టంలేదూ. భారతీయులకి స్వతంత్రం రావడం అన్నాడు—

ఆఫీసు జెయిల్లో శిక్షలు శిక్షను లెక్కపెడుతూన్న నా గుమస్తా గుండెల్లో అదినాటంతేనా—.

ఇంతట్లో...ఒరే తమ్ముడూ నువ్వుండురా. వాడికీ సంగతంతా చెప్తా-అంటూ ముందుకొచ్చాడు మా కరీంగాడు—

“అమ్మ వీడిదుంపతెగా...దొరనే ఒరే తమ్ముడూ అంటున్నాడు—వీడుగానే తాగివచ్చాడేమో! తాచెడ్డ కోతి...అన్నట్టూ నా వుద్యోగానికూడా నీళ్లధార తెచ్చాడని మరీ తెల్లపోయా.

ఒరేయి ఎందుకలా భయపడతావూ? దొరన్నాడనా? వాడు మాత్రం మన సోదరుడు కాడట్రా...త్యాగానికి పేరుపడింది! మన భరతఖండం.

ఎప్పుడో వాళ్లు మన్ని తిన్నగా చూశారుకాదని. స్వతంత్రం వచ్చిందని వాళ్లని అలుసుగా చూడకూడదు. పుట్టినే అన్నారా పెద్దలు వుపకారికి నుపకారము...అన్న పద్యం?—.

వీడి తస్సాగొయ్యా...ఆఫీసు లో నే మాకీ; మాకీ! అని ఏ ఒకే తురకముండా కొడుకు, తెలుగు వుపమానాల్తో సహా నీతులు చెప్తున్నాడే మా... అని. ఇంకా ఆశ్చర్యపోయా—

అలా తెల్లపోతావేం! మీకు పూర్తిగా స్వాతంత్ర్యం వచ్చేసింది! మీకు కావలసిన సౌకర్యాలూ- మీ కష్టసుఖాలూ నేను స్వయంగా చూస్తూంటాను. వచ్చే వోటింగులో నన్ను మాత్రం మన ఆఫీసుకు ఎన్నుకుంటారుగాదూ? మీరంతా...అన్నాడు మా దొర!

ఆ అనడంలో మునుపటి క్రూరత్వం; ఆకళ్లల్లో. ఈర్ష్య మిటకరింపూ లేదు.

నాకు వళ్ళంతా పులకరించింది! దాంతో నాలోవున్న బానిసజ్వాలలుపోయి ఆస్థానంలో అచందమరీచులు అలుముకున్నాయి. అలా అన్న మా దొరకి ఏమని సమాధానం చెప్పాలో ఆ ఆనందంలో అంతుదొరికిందికాదు!—

మునుపటికోపం నామీదవుంచుకోకు, అవో చెడ్డరోజులు. మీరంతా ఓటింగుచేస్తేనే నావుద్యోగం! మీఅభిప్రాయాల్లోవుంది నాజీవితరథం నడక అన్నాడు మా దొర!

ఊఁకట్టమన్నాడు! మా కరీం—

మీ యిష్టమ్! అని అనగలిగా నేనుమాత్రం-

మేంముగ్గురం ఒకరిభుజంమీద ఒకరు చెయ్యి వేసుకుని అంతులేని ఆనందంతో ఆపాటలో మా కంఠం కలుపుతూ పాడాము. మా భుజంపై...జయ భారతధంకా...అని—

ఆ ఆనందపారవశ్యంలో వూపిన చెయ్యి టేబిలుమీద వున్న పేపరువెయిటుకి కాలుమీద తోసెయ్యడంనుంచి నావెలుగుకి చీకటిదీపమల్లా ఆవురించింది.

కళ్ళు విప్పేసరికి బల్లమీద కాయితాల్లో మా దొర సంతకాలుమీద వురుముతున్నాయి.

చెప్పకుండానే భుజమ్మీద సవారీ చేస్తూంది దస్తరాలుకట్ట...కంగారుతో ఆఫీసుకు నడుస్తూంటే వెనకాల వెంటబెడుతోంది, కరీంబ్లాక్...అన్న మా దొర మొదటిపాదం! మళ్లా విముక్తిలేని బానిస కీలకులు నాలో అలుముకున్నాయి—

వుద్దేశ్యం :—

స్వాతంత్ర్యం రావడం నాలాంటి బానిస బ్రతుకులకి విమోచనఅవడం ఈ రెండు విషయాలూ స్వప్నగతంలా తోచడమే యీ నిరాశ! కథారూపం!

